


# మనం

చిత్తూరు | తిరుపతి

గురువారం 17, జూలై 2025

4 పేజీలు




# సీమకు జలసిరులు

## హంద్రీనీవా ఫేజ్-1 కాలువల విస్తరణ పనులు పూర్తి

**3,850 క్యూసెక్కులకు పెరిగిన కాలువ సామర్థ్యం**

**వంద రోజుల్లో లక్ష్యాన్ని పూర్తి చేసిన కూటమి ప్రభుత్వం**

**జీడిపల్లి రిజర్వాయర్ వరకూ నీళ్లు తరలింపు**

**రోజు వారీ టార్గెట్లు పెట్టి పనులు పూర్తి చేయించిన సీఎం**

**ఈ నెలాఖరుకు కుప్పం, పుంగనూరు బ్రాంచ్ కెనాల్ వరకూ నీళ్లు**

**హంద్రీనీవా సుజల స్రవంతి ఫేజ్ 1, 2 ప్రాజెక్టుకు రూ.3,890 కోట్లు**

**తీరనున్న రాయలసీమ తాగు, సాగునీటి కష్టాలు**

**మల్యాల పంపింగ్ స్టేషన్ వద్ద ఈ నెల 17న నీటిని విడుదల చేయనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు**

**ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ . మునిరత్నం, సురేష్ బాబు**



కుప్పం జూలై 15 మనం న్యూస్: కుప్పం మున్సిపాలిటీకి సంబంధించి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో

కూటమి ప్రభుత్వం చొరవ, వేగవంతమైన నిర్ణయాలు రాయలసీమకు జలసిరులు తెచ్చాయి. హంద్రీనీవా ఫేజ్-1 కాలువల విస్తరణ పనులు పూర్తి కావటంతో సీమ జిల్లాలు సస్యశ్యామలం కానున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ నెల 17వ తేదీన నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం మల్యాల పంపింగ్ స్టేషన్ వద్ద విస్తరణ పూర్తైన హంద్రీనీవా కాలువకు నీటిని విడుదల చేయనున్నారు. ముందు ప్రకటించినట్టుగానే వంద రోజుల్లో ఈ కాలువ విస్తరణ పనుల లక్ష్యాన్ని కూటమి ప్రభుత్వం పూర్తి చేసింది. రూ.696 కోట్లతో చేపట్టిన ఈ విస్తరణ పనులతో హంద్రీనీవా ఫేజ్ 1 కాలువ ప్రవాహ సామర్థ్యం 3850 క్యూసెక్కులకు పెరిగింది. రాయలసీమకు తాగు, సాగునీరివ్వాలన్న సంకల్పంతో రోజువారీ టార్గెట్లు పెట్టి మరీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఫేజ్ 1, ఫేజ్ 2 కాలువ పనుల్ని పరుగులు పెట్టించారు. ప్రస్తుతం ఫేజ్ 1 కాలువ విస్తరణ పనులతో అదనంగా 1600 క్యూసెక్కుల మేర నీటిని తరలించేందుకు అవకాశం కలిగింది. దీంతో జీడిపల్లి రిజర్వాయర్‌ను పూర్తి సామర్థ్యంతో నీటిని నింపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. తద్వారా కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాల్లో ఆయకట్టుకు సాగునీరు, 33 లక్షల మంది ప్రజలకు దాహార్తిని తీర్చేలా కూటమి ప్రభుత్వం ఈ ప్రాజెక్టును శరవేగంగా పూర్తి చేసింది. మల్యాల నుంచి జీడిపల్లి వరకూ 216 కిలోమీటర్ల మేర హంద్రీనీవా కాలువ విస్తరణ పనులు పూర్తి కావటంతో జీడిపల్లి, కృష్ణగిరి, పత్తికొండ, గాజులదిన్నె సహా స్థానికంగా రాయలసీమ జిల్లాల్లోని చెరువులను కూడా నీటితో నింపనున్నారు. దీంతో సీమ జిల్లాల్లో భూగర్భజలాలు గణనీయంగా పెరిగేందుకు ఆస్కారం కలిగిందని ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అన్నారు

**12 ఏళ్ల తర్వాత మళ్లీ 40 టీఎంసీలు**

గతంలో హంద్రీనీవా ఫేజ్ 1 కాలువ పూర్తి సామర్థ్యం 2,200 క్యూసెక్కులు మాత్రమే ఉండటంతో ఇప్పటి వరకూ 1-2 సార్లు మాత్రమే వరద సమయంలో 40 టీఎంసీల నీటిని వినియోగించుకున్న పరిస్థితి. ప్రస్తుతం కాలువల సామర్థ్యం 3,850 క్యూసెక్కులకు పెరగటంతో ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం మేరకు 40 టీఎంసీల వరద జలాలను ఈ ఏడాదిలో రాయలసీమ జిల్లాలకు వినియోగించుకునే అవకాశం కలగనుంది. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు శరవేగంగా హంద్రీనీవా కాలువ ఫేజ్ 1 విస్తరణ పనుల్ని జలవనరుల శాఖ పూర్తి చేసింది. నెలకు దాదాపు 4.27 టీఎంసీల చొప్పున నాలుగు నెలల వరద కాలంలో అదనంగా 17.10 టీఎంసీల నీటిని తీసుకునేందుకు అవకాశం ఈ విస్తరణ పనుల ద్వారా కలిగింది. దీంతో హెచ్ఎన్ఎస్ఎస్ ప్రాజెక్టుకు కేటాయించిన 40 టీఎంసీల నీరు కర్నూలు, అనంతపురం, చిత్తూరు, కడప జిల్లాల తాగు, సాగునీటి కష్టాల్ని తీర్చనున్నాయి. హెచ్ఎన్ఎస్ఎస్ ఫేజ్ 1 ద్వారా నంద్యాల జిల్లాలో 2906 ఎకరాలు, కర్నూలు జిల్లాలో 77,094 ఎకరాలు, అనంతపురం జిల్లాలో 1,18,000 ఎకరాల ఆయకట్టుకు నీరు అందనుంది. ఫేజ్ 2 ప్రాజెక్టులో భాగంగా అనంతపురం జిల్లాలో మరో 2.27 లక్షల ఎకరాలు, కడప జిల్లాలో 37,500 ఎకరాలు, చిత్తూరు జిల్లాలో 1.40 లక్షల ఎకరాల మేర ఆయకట్టుకు నీరు అందనుంది. మొత్తంగా ఫేజ్ 1, ఫేజ్ 2 ద్వారా 6 లక్షల పైచిలుకు ఎకరాలకు సాగునీరు, 33 లక్షల మందికి తాగునీరు అందనుందని ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి ఎస్ మునిరత్నం అన్నారు

**కూటమి వచ్చాకే మళ్లీ హంద్రీనీవా పనులు**

2014-19లో రూ.4,317 కోట్లకు పాలనానుమతులు ఇచ్చిన అప్పటి టీడీపీ ప్రభుత్వం హంద్రీనీవా కాలువల విస్తరణ పనుల్ని 47 శాత మేర పూర్తి చేసింది. 2019 నుంచి 24 వరకూ గత ప్రభుత్వం ఆ పనుల వైపు కన్నెత్తి కూడా చూడలేదు. మళ్లీ కూటమి ప్రభుత్వం వచ్చాక హంద్రీనీవా ఫేజ్ 1 ప్రధాన కాలువ పనుల్లో కదలిక వచ్చింది. 2025 ఏప్రిల్ లో మొదలైన విస్తరణ పనులు కేవలం వంద రోజుల్లో పూర్తి అయ్యాయి. తదుపరి ఫేజ్- 2 పనుల్ని కూడా ఈ నెలాఖరుకు పూర్తి చేసి పుంగనూరు, కుప్పంలోని చివరి ఆయకట్టుకూ నీళ్లు ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. దీని కోసం మొత్తం రూ.3,890 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేస్తోందని అన్నారు

# రాజకీయ పలుకుబడితో దౌర్జన్యం

**భూ బాధితుల ఆవేదన**



తిరుపతి జూలై 16 మనం న్యూస్ : సత్తి వేదు నియోజకవర్గం ఎమ్మెల్యే కుమారుడు సుమన్ చెప్పాడని ఎక్స్ ఎంపీపీ గోవింద్ స్వామి కుమారుడు ముఖేష్ మా భూమిలో చెట్లను తొలగించి భూమిని కబ్జా చేశారని అడిగితే మమ్మలను చంపేస్తానాని మమ్మలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని భూ బాధితులు నారాయణవనం మండలం సీఎం వెంకటేశం తన కుటుంబ సభ్యులు ఆవేదనను తెలిపారు. బుధవారం తిరుపతి ప్రెస్క్లబ్లో విలేకరుల సమావేశంలో భూ బాధితులు మాట్లాడుతూ తిరుపతి జిల్లా, నారాయణవనం మండలం, ఎరుకంబట్టు రెవెన్యూ గ్రామము సర్వే నెం. 86/15 2 0.77 20, 86/2 (86/25) 5 2 1-92 2, 86/365 0.14 ? మొత్తం ఎ 2-83 సెంట్లు భూమి మా తాతగారైన చంద్రప్ప కిష్టప్ప మొదలి పేరిట వుంటూ వారి కుమారులైన 5 మందికి వారసులైన మేము మా స్వాధీనానుభవములో వుంటూ అనుభవించుకుంటున్నాము. ఈ భూమిని మేము భాగపరిష్కారము కొరకు తిరుపతి 3వ అదనపు జిల్లా కోర్టు నందు ఓ.యస్.నెం. 43/2024, ఐ.ఏ.నెం. 133/2024 కేసు నడుస్తున్నది., 10.07.2025వ తేదిన గురువారం ఉదయం 7.00 గం?లకు జేసీబీతో సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కుమారుడు సుమన్ చెప్పాడని ఎక్స్ ఎంపిపి గోవింద స్వామి కుమారుడు ముఖేష్ అనువారు మా భూమిలోకి వచ్చి అందులో వున్న చెట్లను తొలగిస్తున్నారు. మరియు వ్యవసాయ బావిని కూడా పూడ్చివేసినారు (ఫొటో జతపరచడమైనది). సదరు సమాచారం తెలుసుకొన్న మేము అక్కడికి వెళ్లి మా భూమిలో ఎందుకు క్లీన్ చేస్తున్నారని అడిగితే మీవల్ల అయ్యింది చేసుకోండి, భూమిలోకి దిగితే మిమ్మల్ని చంపేస్తామని అని బెదిరించి, ఈ భూమికి సంబంధించిన రికార్డులన్నీ మావద్ద వున్నాయి, మీదగ్గర వున్న రికార్డులన్నీ పోర్జరీ రికార్డులు అని మాపై దౌర్జన్యం చేస్తున్నారు. ఈ విషయమై వెంటనే తిరుపతి జిల్లా కలెక్టరేట్ నందు మరియు ఎస్పీ కి స్పందన నందు ఫిర్యాదు చేయడం జరిగింది.రాజకీయ పలుకుబడితో మాపై దౌర్జన్యం చేస్తున్న వారిపై సంబంధిత అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయగలరని పత్రికాముఖంగా కోరుచున్నాను.

ఈ కార్యక్రమంలో సి.ఎం. వెంకటేశం మరియు కుటుంబ సభ్యులు, సి.రమేష్, సి.ఎస్.పన్నీర్ సెల్వం, సి.పి.దొరైరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# అధైర్యపడకండి.. అండగా ఉంటా..!

**భాస్కర్ నా సొంత మనిషి.. చెవిరెడ్డి బిడ్డలకు జగనన్న భరోసా**



తిరుపతి రూరల్ జులై 16మనం న్యూస్: అక్రమ కేసులు పెట్టారు.. జైలుకు పంపారని అధైర్య పడకండి.. అండగా నేనున్నాను.. భాస్కర్ నా సొంత మనిషి.. ఈ దొంగ కేసులు ఏమీ చేయలేవు..”అంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చెవిరెడ్డి బిడ్డలకు భరోసా కల్పించారు. విజయవాడలోని తాడేపల్లి నివాసంలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలు జగనన్నను కలిశారు. ఏపీ లిక్కర్ స్కాం కేసులో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేయడం, అదే కేసులో చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని నిందితునిగా చేర్చడం వంటి అంశాలపై చర్చించిన జగన్ మీరు ధైర్యంగా ఉండండి, న్యాయ పరంగా పోరాడుదాం.. మీకు నేను, పార్టీ అండగా ఉంటుందని మనోధైర్యం కల్పించారు. మీరే మా ధైర్యం, మీ మాటే మాకు బలం, మీ పోరాటమే మాకు స్ఫూర్తి జగనన్న.. అంటూ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలు బదులివ్వడంతో జగనన్న వారి భుజం తట్టి చిరునవ్వులు చిందించారు.

# మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన.. ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు గురువారెడ్డి..



ఎస్ఆర్ పురం జూలై 16 మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ని బుధవారం విజయవాడలోని వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్ఆర్ పురం మండలం వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ఉమ్మడి జిల్లా వైఎస్ఆర్సిపి ఉపాధ్యక్షులు గురువారెడ్డి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సత్కరించారు..అనంతరం ఆయన మాట్లాడుతూ అక్రమ కేసులు అరెస్టు అయిన ప్రతి ఒక్కరికి వైఎస్ఆర్సిపి పార్టీ అండగా ఉంటుందని జగనన్న భరోసా ఇవ్వడం జరిగిందన్నారు. అక్రమ అరెస్టులులో అరెస్ట్ అయిన వారికి న్యాయ సలహా రక్షణ ఇవ్వడానికి కట్టుబడి ఉన్నామని న్యాయవాది మనోహర్ రెడ్డి కి జగన్ అన్న సూచించినట్లు తెలిపారు. కార్యకర్తలు వైఎస్ఆర్సిపి నాయకులు ఎవరు ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరికి అండగా ఉండాలని జగనన్న హామీ ఇచ్చారన్నారు.. రాబోయే ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డిని సీఎంగా గెలిపించుకుంటామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు గురవారెడ్డి,రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి బండి హేమ సుందర్ రెడ్డి, గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం బూత్ కన్వీనర్ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి సంక్షేమ సంఘం వారి సౌజన్యంతో టి. బి. రోగులకు పౌష్టికాహార కిట్లు పంపిణీ



కలికిరి జూలై 16 మనం న్యూస్ :కలికిరి రెడ్డి సంక్షేమ సంఘం వారి సౌజన్యం తో మండలం లోని 15 మంది టి.బి (క్షయ )వ్యాధిగ్రస్థులకు పౌష్టికాహార కిట్లను బుధవారం ఉచితంగా పంపిణీ చేశారు. కలికిరి ధరణి హోటల్ ప్రాంగణం లో ఏర్పాటు చేసిన సమావేశం లో అధ్యక్షులు పులి సత్యనారాయణ రెడ్డి, అన్నమయ్య జిల్లా అదనపు డి. ఎమ్. హెచ్. ఓ. డాక్టర్ రమేష్ బాబు మరియు ఇతర సంఘ సభ్యులు పాల్గొన్నారు. టీబీ రోగులకు బెల్లం 1 కేజీ, శనగ గింజలు అరకేజి, గోధుమ పిండి రెండు కేజీలు, రాగి పిండి కేజీ, ఆయిల్ అర లీటరు, కంది పప్పు అరకేజి, శనగలు అరకేజి మొత్తం రు 500 రూపాయల విలువ గల ఒక నెలకు సరిపడా సరుకుల ను టీబీ రోగులకు ఉచితంగా అందజేశారు. ఆరు నెలల పాటు రోగులకు పౌష్టికాహార కిట్లను అందజేయనున్నట్లు రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు పులి సత్యనారాయణ రెడ్డి తెలిపారు. టి.బి. ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా 2027 సంవత్సరానికి టి.బి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం కు రెడ్డి సంక్షేమ సంఘం ఎల్లవేళలా సహకరిస్తుందని సభ్యులు దొరబాబు రెడ్డి, అమరనాద రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, ఇట్లమ్ సత్యనారాయణ రెడ్డిలు పేర్కొన్నారు. అదనపు డి.ఎమ్.హెచ్.ఓ. డాక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ దాతలు ఇలా ముందుకు వచ్చి పౌష్టికహర కిట్స్ అందచేయడం హర్షనీయమని అన్నారు.జబ్బు వచ్చిన తరువాత భాద పడేకంటే వ్యాధి పట్ల అవగాహన కలిగి ముందు జాగ్రత్తలు పాటి%శీ%చడం ముఖ్యమని అన్నారు. మేడి కుర్తి పి. హెచ్. సి. వైద్యులు డాక్టర్ కావ్య గంధ మాట్లాడుతూ ప్రతీ టి. బి. రోగి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. వేళకు మందులు, ఆహారం తీసుకోవాలన్నారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ ప్రతీ టి. బి. రోగి పౌష్టికాహర కిట్స్ వారు మాత్రమే ఉపయోగించుకోవాలన్నారు. స్వచ్ఛ%శీ%దంగా టి. బి. రోగులకు పౌష్టికాహార కిట్ల తో చేయూతనివ్వడం రెడ్డి సంక్షేమ సంఘం సభ్యుల దాతృత్వానికి నిదర్శనమన్నారు. దాతలు ముందుకు వచ్చి టి బి. రోగులను దత్తత తీసుకోవాలని పిలుపునిచ్చారు. టి. బి. పర్యవేక్షకులు నాగిరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం టి.బి. వ్యాధికి అన్ని రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు, చికిత్స లు ప్రభుత్వ ఆసుపత్రుల్లో పూర్తిగా ఉచితమన్నారు. ప్రయివేట్ హాస్పిటల్ కు వెళ్లి డబ్బులు ఖర్చు పెట్టుకోరాదనీ అన్నారు. అనంతరం టి. బి. కరపత్రాలు రెడ్డి సంక్షేమ సంఘం వారు ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమం లో సి. హెచ్ ఓ కృష్ణ కుమారి,టి. బి. సిబ్బంది భూపతి, ఆశా కార్యకర్తలు మరియు టి. బి. రోగులు, ప్రజలు పాల్గొన్నారు.



## శోభాయమానంగా పుష్పపల్లకీ సేవ

**శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్ప అభయం**

తిరుమల, జూలై 16,మనం న్యూస్:తిరుమల శ్రీవారి ఆలయంలో బుధవారం సాయంత్రం సాలకట్ల ఆణివార ఆస్థానం సందర్భంగా పుష్పపల్లకీ సేవ వైభవంగా జరిగింది.వివిధ రకాల పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించిన పల్లకీపై శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో భక్తులకు అభయమిచ్చారు.ఈ కార్యక్రమంలో టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు, బోర్డు సభ్యులు శ్రీమతి పనబాక లక్ష్మి, అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి, ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, పేష్కార్ రామకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## టీటీడీ స్థానికాలయాల్లో శాస్త్రోక్తంగా ఆణివార ఆస్థానం

తిరుపతి(టీటీడి),జూలై 15,మనం న్యూస్: తిరుపతి శ్రీ గోవింద రాజస్వామి ఆలయం, శ్రీ కోదండరామాలయం, శ్రీలక్ష్మి నారాయణ స్వామి ఆలయాలలో బుధవారం సాయంత్రం ఆణివార ఆస్థానం శాస్త్రోక్తంగా జరిగింది.ఆణిమాసం చివరి రోజున నిర్వహించే కొలువు కావడంతో దీనికి ఆణివార ఆస్థానం అని పేరు. పూర్వం మహంతులు దేవస్థాన పరిపాలనను స్వీకరించిన రోజు అయిన ఈ ఆణివార ఆస్థానం నాటి నుండి టీటీడీ ఆదాయ వ్యయాలు, నిల్వలు, వార్షిక లెక్కలు ప్రారంభమయ్యేవి. టీటీడీ ధర్మకర్తల మండలి ఏర్పడిన తరువాత వార్షిక బడ్జెట్‌ను మార్చి %-% ఏప్రిల్ నెలలకు మార్చారు.శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయం శ్రీ గోవిందరాజస్వామి వారి ఆలయంలోని బంగారు వాకిలి వద్ద శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజస్వామి వారిని వేంచేపు చేసి సాయంత్రం ఆస్థానం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ పుండరీక వల్లి అమ్మవారి ఆలయం నుండి నూతన వస్త్రాలను విమాన ప్రదక్షణగా తీసుకువచ్చి శ్రీ గోవిందరాజస్వామివారికి సమర్పించారు.ఈ కార్యక్రమంలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, డెప్యూటీ ఈవో శ్రీమతి వి.ఆర్. శాంతి, ఏఈవో శ్రీ భాస్కర నారాయణ చౌదరి, ఇతర అధికారులు పాల్గొన్నారు.శ్రీ కోదండరామాలయంలో శ్రీ కోదండరామాలయంలో బుధవారం సాయంత్రం ఆలయంలోని గరుడాళ్వార్ ఎదురుగా శ్రీ సీతా లక్ష్మణ సమేత కోదండరాములవారి ఉత్సవమూర్తులను వేంచేపు చేసి ప్రత్యేకంగా ఆస్థానం నిర్వహించారు.అనంతరం స్వామివారు హనుమంత వాహనంపై ఆలయ నాలుగు మాడవీధుల్లో విహరించి భక్తులను కటాక్షించారు.

ఈ కార్యక్రమంలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, ఏఈఓ రవి, టెంపుల్ ఇన్స్పెక్టర్ సురేష్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

అలిపిరి శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయంలోఅలిపిరి పాదాల మండపం లక్ష్మీ నారాయణ స్వామి ఆలయంలో బుధవారం ఆస్థానం ఘనంగా నిర్వహించారు.



## బంగారు కుటుంబలకు భరోసా ఇవ్వాలి

**జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్**

తిరుపతి కలెక్టరెట్, జూలై 16 (మనం న్యూస్) పేదరికం నిర్మూలన దిశగా పి4 కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. బుధవారం తిరుపతి కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నందు జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, మున్సిపల్ కమిషనర్ నారపురెడ్డి మౌర్య, ట్రైన్ కలెక్టర్ సందీప్ రఘువాన్షీ, మార్గదర్శకులతో కలిసి పి4 పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పి4 కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, జిల్లాలోని బంగారు కుటుంబాలను గుర్తించడం జరిగిందని తెలిపారు. టాప్ 10% వాళ్ళు బాటమ్ 20% గల బంగారు కుటుంబాలను గుర్తించి వారికి అవసరాల మేరకు విద్య, నైపుణ్యం తదితర వారికి కావాల్సిన అవసరాలను కల్పించడం, భరోసా ఇచ్చేలా చూడాలని తెలిపారు. బంగారు కుటుంబాలతో మార్గదర్శకులు దీర్ఘకాలిక సంబంధం కలిగి వారికి అండగా ఉండాలని తెలిపారు. ఈ నెల 19వ తేదీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుపతి జిల్లాకు రానున్నారని, ప్రజావేదిక కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబాలు, మార్గదర్శకులతో రాష్ట్ర ముఖ్యమంత్రి పరస్పర చర్య కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య,తాజ్ హోటల్, రాస్, అమరరాజా, రోటరీ క్లబ్, పాయ్ వైస్రాయ్ హోటల్ కు సంభందించిన ప్రతినిధులు మార్గదర్శకులు తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ ను కలిసిన పఠాన్ ఖాదర్ ఖాన్



మదనపల్లె, జూలై 16,మనం న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబులిని,బుధవారం రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు రాయచోటి పరిశీలకులు లిపఠాన్ ఖాదర్ ఖాన్ అయన స్వగృహంలో మర్యాద పూర్వకంగాలికలిసి చర్చించడం జరిగింది.ఈ సందర్భంగా నాకు రాష్ట్ర హజ్ కమిటీలో మరియు రాయచోటి పరిశీలకులుగా నియమించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపటం జరిగింది ఈ సందర్భంగా, ఆయన మాట్లాడుతూ ముస్లిం సమాజానికి తగిన రీతిలో న్యాయం చేస్తాననీ హామీ ఇవ్వడం జరిగింది. మైనారిటీ సంక్షేమం పట్ల ఆయన చూపిన శ్రద్ధ అభినందనీయమన్నారు

# కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారు



ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

గుడిపాల జూలై 16 మనం న్యూస్ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ పాలనపై రాష్ట్ర ప్రజలు సంతృప్తికరంగా, సంతోషంగా ఉన్నారని, క్షేత్రస్థాయి పర్యటనలో ప్రజల నుంచి అపూర్వ స్పందన వస్తోందని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. "సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి మీ ఎమ్మెల్యే" కార్యక్రమంలో భాగంగా బుధవారం చిత్తూరు నియోజకవర్గ గుడిపాల మండలంలోని పానాటూరు, గొల్లమడుగు, బొమ్మ సముద్రం, మరకాలకుప్పం గ్రామపంచాయతీ పరిధిలో విస్తృ తంగా పర్యటించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏడా ది పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రతి ఇంటి వద్ద వృద్ధులు, మహిళలు, రైతులను ఆప్యాయంగా పలకరించి ప్రభు త్వ సంక్షేమ పథకాలు అందుతున్న తీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆరా తీశా రు. ఈ సందర్భంగా అనుపు గ్రామానికి నూతనంగా వేసిన బీటీ రోడ్డును ప్రారంభించారు. గ్రామాల్లో తెదేపా జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సుబ్బా నాయుడు, సొసైటీ చైర్మన్ ప్రతాప్ నాయుడు, అనిల్, బాలాజీ నాయుడు, నాగరాజు యాదవ్, సుమతి, హరి, మాజీ ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, గ్రామ కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ఏడాది సుపరి పాలనకు తొలి అడుగు కార్యక్రమం



కుప్పం జూలై 16 మనం న్యూస్: కుప్పం మున్సిపాలిటీలో తెలుగుదేశం పార్టీ కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కుటుంబ సాధికార సమితి సభ్యుడిగా ఉన్న 166 బూత్ పరిధిలో బుధవారం పాల్గొనడం జరిగింది.. ఇంటింటికీ తిరిగి కరపత్రాల ద్వారా కూటమి ప్రభుత్వంలో గౌరవనీయులైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు . భవిష్యత్తులో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. అభివృద్ధి పనులపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారు. తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను స్థానికులు ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మా ఇళ్లకు వద్దు స్మార్ట్ మీటర్లు అంటూ ముఖ్యమంత్రికి ప్రజలు మెయిల్

**సిపిఎం ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్లు రద్దు కోరుతూ విస్తృత ప్రచారం**



మదనపల్లి జూలై 16 మనం న్యూస్: మా ఇళ్లకు వద్దు స్మార్ట్ మీటర్లు అంటూ ప్రజలు విస్తారంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మెయిల్ ద్వారా లేఖలు పంపించారు. బుధవారం మదనపల్లి పట్టణంలో విజయనగర్ కాలనీ, శివాజీ నగర్, గొల్లపల్లి ప్రాంతాలలో సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటికి కరపత్రాలు పంచుతూ క్యూఆర్ కోడ్ ఆధారంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు లేఖ రాశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజలపై భారాలు వేసే ప్రీపెయిడ్ విద్యుత్ స్మార్ట్ మీటర్లను వెంటనే ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ స్మార్ట్ మీటర్లను పెట్టాలనుకున్న వైసిపి ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారని, నేడు కూటమి ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల ఒప్పందాన్ని శరవేగంగా అమలు చేయడం సిగ్గుచేటు అని విమర్శించారు. ఇప్పటికే ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రయివేటు కంపెనీల్లో, సంస్థల్లో బిగించారని, ప్రజా ఆమోదం లేకుండా ప్రజల ఇళ్లకు కూడా బలవంతంగా బిగిస్తున్నారని తెలిపారు. ఈ స్మార్ట్ మీటర్లు అనేక విధాలుగా ప్రజలకు నష్టదాయకమన్నారు. ఒక్కో స్మార్ట్ మీటర్ సుమారు రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకూ ఖరీదు ఉంటుందని, దాన్ని ప్రతి నెలా వచ్చే కరెంటు బిల్లులో ప్రజలపైనే భారంగా వేస్తారని చెప్పారు. టైమ్ ఆఫ్ ది డే పేరుతో కరెంటు వాడకాన్ని బట్టి కూడా ఛార్జి ఏ రోజుకారోజు విపరీతంగా పెరిగే అవకాశం ఉందన్నారు. సెల్‌ఫోన్లకు రీఛార్జి చేయించుకున్నట్లే కరెంటుకు కూడా రీఛార్జి చేయించుకోవాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. రీఛార్జి చేసుకోకపోతే కరెంట్ సరఫరా నిలిచిపోయే ప్రమాదం కూడా ఉందన్నారు. ఒక నెల కరెంట్ బిల్లు కట్టకపోతే రెండో నెలలో కట్టే సౌకర్యం నేడు ఉందని, స్మార్ట్ మీటర్లు పెడితే అలాంటి సౌకర్యం ఉండదని తెలిపారు. ప్రజలకు నష్టం చేకూర్చే ఇలాంటి స్మార్ట్ మీటర్ల బిగింపు నిర్ణయాన్ని తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్లను బలవంతంగా పెట్టాలని చూస్తే ప్రజలందరూ ఐక్యంగా వాటిని పగలగొట్టాలని పిలుపునిచ్చారు. ప్రజలందరూ స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ప్రభాకర్ రెడ్డి, కాలనీ ప్రజలు వెంకటాద్రి, చలపతి, శ్రీరాములు, మహేష్, విజయ్, భాగ్యమ్మ, భాగ్యలక్ష్మి, గౌరి, లలిత, శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి హయాంలోనే గ్రామీణ అభివృద్ధి సాధ్యం, సి పరంధామ్ యాదవ్

**వేదాంతపురంలో తొలి అడుగు కార్యక్రమానికి విశేష స్పందన.**



తిరుపతి రూరల్: తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి సాధ్యమవుతుందని వేదాంతపురం టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు చెరుకుల పరంధామ్ యాదవ్ అన్నారు. బుధవారం కూటమి ప్రభుత్వ పాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి వెంకట మణి ప్రసాద్ ( నాని) గ్రామీణ ప్రాంతాలలో మౌలిక వసతులైన తాగునీరు, మురుకి నీటి కాలువలు, సిమెంట్ రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం హయాంలోనే పల్లె పండుగ కార్యక్రమం లో భాగంగా గ్రామాలలో అభివృద్ధి పనులు చురుకుగా సాగుతున్నాయన్నారు. ప్రభుత్వ ఏడాది పాలనలో ఎమ్మెల్యే పులివర్తి నాని ఆధ్వర్యంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ... " ఇది మంచి ప్రభుత్వం " ప్రజా సంక్షేమాన్ని కోరే కూటమి ప్రభుత్వమని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే పులివర్తి నాని నిరంతరం నియోజకవర్గం అభివృద్ధి, ప్రజా సంక్షేమం, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన, మహిళల ఆర్థిక సౌలంబన, ప్రజలకు సుపరిపాలన అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని వివరించారు. టిడిపి ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా కూటమి ప్రభుత్వం నెరవేరుస్తున్నదని పేర్కొన్నారు. ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, పింఛన్ల పెంపు, తల్లికి వందనం, అన్నా క్యాంటీన్ లో ఏర్పాటుతో పాటు అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత రవాణా హామీలను కూడా నెరవేరుస్తుందని తెలియజేశారు. తొలి అడుగు కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ టి చిరంజీవి రెడ్డి ఎం శ్యాంబాబు, పి జయచంద్ర, రవి రెడ్డి, కుమార్ స్వామి, ఏ ఢిల్లీ యాదవ్, రఘురాం రెడ్డి, సాయి, మాధవ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# "సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్..'



బంగారుపాలెం యాదమరి జూలై 17 మనం న్యూస్ : పూతలపట్టు నియోజకవర్గం, యాదమరి మండలం, భూమిరెడ్డిపల్లె, కాశీరాల పంచాయతీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో "పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ శ్రీ కలికిరి మురళీమోహన్ గారు" పాల్గొన్నారు. అంతకుముందు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే మురళీమోహన్ గారికి యాదమరి మండలం నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు వివరిస్తూ వాటికి సంబంధించిన కరపత్రాలను పంచుతూ ముందుకు సాగారు. కాశీరాల గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం గ్రామాల్లో ప్రజల సమస్యలను తెలుసుకుంటూ కొన్ని సమస్యలు అక్కడికక్కడికే పరిష్కరిస్తూ.. మరికొన్ని సమస్యలు తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. అదేవిధంగా గ్రామాల్లోని ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అంటూ ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో యాదమరి మండల అధ్యక్షులు మురార్జీ యాదవ్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ రబ్బీ, నాయకులు అమరనాథ్ నాయుడు, సుభాష్ నాయుడు మరియు మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## సింగల్ విండో డైరెక్టర్ గుణశేఖర్ రెడ్డికి ఘన సన్మానం

పూతలపట్టు జూలై 16( మనం న్యూస్): పూతలపట్టు సింగల్ విండో డైరెక్టర్ గా నియమితులైన గొడుగు చింత గుణశేఖర్ రెడ్డిని గ్రామంలో బుధవారం గ్రామస్తులు భారీ కేక్ కట్ చేసి ఘనంగా సన్మానించారు. గొడుగు చింత గ్రామంలో తెలుగుదేశం పార్టీ తరపున మొట్టమొదటిగా గుణశేఖర్ రెడ్డి సింగల్ విండో డైరెక్టర్ పదవిని దక్కించుకున్నాడు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ ద్వారా డైరెక్టర్ పది వచ్చిందని ఎమ్మెల్యేకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో బాబు రెడ్డి. నరసింహారెడ్డి. చంద్రశేఖర్ రెడ్డి. సుఖేష్. ఉమాపతి. మోహన్ రెడ్డి. దాము. యుగేష్.ప్రతాప్. ఢిల్లీ. మాధవ్. తదితరులు పాల్గొన్నారు



## నిశ్చల్ నాగిరెడ్డికి ఘన స్వాగతం పలికిన లక్కిరెడ్డిపల్లె మండల నాయకులు మరియు కార్యకర్తలు ప్రజలు

**టిడిపి కార్యకర్తలతో పసుపుమయమైన లక్కిరెడ్డిపల్లె ప్రధాన రహదారులు**



లక్కిరెడ్డిపల్లి జూలై 16 మనం న్యూస్: లక్కిరెడ్డిపల్లి మండలం పర్యటనకు వచ్చిన రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కుమారుడు యువ నాయకుడు మండిపల్లి నిశ్చల్ నాగిరెడ్డి కి మండల టిడిపి నాయకులు కార్యకర్తలు గజమాలలు బాణసంచాలతో ఘన స్వాగతం పలికారు మండల నాయకులు మదనమోహన్ ఆధ్వర్యంలో లక్కిరెడ్డి పల్లి టౌన్ ప్రధానవీధులలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు మరియు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

## కొత్తకోటసి హెచ్ సి హాస్పిటల్ ని సందర్శించినఎంపిడివో నాగరాజ్



పూతలపట్టు జూలై 16(మనం న్యూస్): పూతలపట్టు మండలం %జూ% కొత్తకోట నందుగల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ను బుధవారం పూతలపట్టు ఎంపీడీవో నాగరాజు సందర్శించారు అనంతరంఎంపీడీఓ కొత్తకోట గ్రామపంచాయతి నందు %వాపొూజ% షెడ్, %వానూ=% ట్యాంక్ చుట్టూ శుభ్రతపరిశీలించారు కమ్యూనిటీ హెల్త్%జఎజ% హాస్పిటల్ ని సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమం నందు పంచాయతి కార్యదర్శి, %జఎజ% హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్ కోమల డాక్టర్లునర్మద వెంకటేష్ సునీత కుమార్ జై శ్రీ తదితరుల సిబ్బంది పాల్గొనడం జరిగింది.%ళ2:29 జూఎ, 16/7/2025ర% ం91 81425 93568: సి హెచ్ సి హాస్పిటల్ సందర్శించిన ఎంపీడీవో .ఎస్ డబ్ల్యు పరిశీలిస్తున్న ఎంపీడీవో నాగరాజు

## ఓటర్లు నమోదుపై బిపిఎల్ సిబ్బందికి శిక్షణ తరగతులు





పూతలపట్టు జూలై 16(మనం న్యూస్): ఓటరు నమోదుపై బుధవారం బిపిఎల్ సిబ్బందికి పూతలపట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమావేశ కార్యాలయంలో బంగారుపాలెం తాసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించారు వారం రోజుల పాటు జరుగుతున్న ఈ శిక్షణ తరగతులు ఈనెల 17వ తేదీకి ముగుస్తుందని ఆయన తెలిపారు ఈ శిక్షణా తరగతులనిర్వహించడం కోసం ఢిల్లీ నందు ప్రత్యేకంగా శిక్షణ పొందిన చంద్రబాబు రోజుకి 50 మందికి శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా బంగారు పాల్యం ఏఎస్ఓ వరదరాజన్ ప్రత్యేకంగా వారికి శిక్షణలో అర్థమయ్యే విధంగా వివరించారు విధులయొక్క బాధ్యతలపై వారికి అవగాహన కల్పించారు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు నమోదు కోసంఫారం 6, పరిశీలన కోసం ఫారం 7 , తొలగింపుకోసం 8 , నమోదు చేసుకోవాలని అన్నారు నాలుగు సంవత్సరాలకు ఒకసారి చిత్తూరు సీఈవో కార్యాలయం నందు వీరికి శిక్షణ ఉంటుందని అక్కడ శిక్షణ పొంది పాసైన వారికి విధులు కేటాయిస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో పూతలపట్టు ఎన్నికల డిటి మహేశ్వరి బంగారు పాల్యం డిటి బాబు బిపిఎల్ సిబ్బంది పాల్గొన్నారు

## మాజీ రిటైర్డ్ ఎంఈఓ కృష్ణారెడ్డి మృతి

**శ్రద్ధాంజలి ఘటిస్తున్న వైసిపి మహిళ నాయకురాలుగౌహతి సుబ్బారెడ్డి**

పూతలపట్టు జూలై 16(మనం న్యూస్): పూతలపట్టు మండలం, చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ కి చెందిన ముత్తిరేవుల 1వ వార్డు లో మాజీ రిటైర్డ్ ఎం.ఈ.ఓ కృష్ణారెడ్డి బుధవారం ఉదయం స్వర్గప్రాప్తి చెందడంతో ఆయన స్వగృహంలో శ్రద్ధాంజలి ఘటించి, ఆత్మకు శాంతి కలగాలని ఘన నివాళులర్పించిన వైసిపి నాయకురాలు పూతలపట్టు గౌహతి సుబ్బారెడ్డి

## అమ్మవారి సేవలో గుంటూరు ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్



తిరుచానూరు, జూలై 16 (మనం న్యూస్) తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని గుంటూరు ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ బుధవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి ఆలయం వద్ద ఈ కార్యక్రమంలో ఆలయ ఏవీఎస్వో రాధాకృష్ణమూర్తి, సూపరింటెండెంట్ రమేష్ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న వారికి ఆలయాధికారులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పై ఆరోపణలు చేసే వారి పై చర్యలు తీసుకోండి



శ్రీకాళహస్తి, జులై 16,మనం న్యూస్. రాయుడు మరణాన్ని వైసిపి నాయకులు సామాజిక మాధ్యమాలలో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కి ఆపాదించడం సమంజసం కాదని అయనపై అసత్య ఆరోపణలు చేసే వారిపై చర్యలు తీసుకోవాలని మైనారిటీ నాయకులు బుధవారం డిఎస్పీ నరసింహ మూర్తి కి పిర్యాదు చేశారు. శవరాజకీయాలు చేసేవారిపైచట్టపరమైన,న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని ఇలాంటివి మళ్లీ మళ్లీ పునరావృతం,కాకుండా సమాజంలో ఒక ఆందోళనకరమైనటువంటి వాతావరణం సృష్టించినటువంటి సామాజిక మాధ్యమాల సైకోలను కఠినంగా శిక్షించాలని కోరారు. కార్యక్రమంలో తెలుగుదేశం ముస్లిం మైనార్టీ పార్టీ నాయకులు షేక్ జీలాన్, పి అస్మత్,బషీర్, అబ్దుల్ కరీం, షఫీ, జహీర్ అహమ్మద్, జాకీర్, ముజీబ్, సాజిద్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ మరో మహిళ మృతి



రామసముద్రం, జులై 16 మనం న్యూస్:రోడ్డుప్రమాదంలో గాయపడ్డ మరో మహిళ మృతి. రామసముద్రం మండలంలోని చెంబకూరు గ్రామపంచాయతీ లోని బలిజపల్లె క్రాస్ వద్ద గత నెల 21న ట్రాక్టరు వాహనం ఢీకొని దిగువపల్లె లక్ష్మీ నరసమ్మ ,శ్రీనివాసులు మృతి చెందిన విషయం తెలిసిందే. అదే రోడ్డు ప్రమాదంలో వాహనం ఢీకొన్న కృష్ణమ్మ కు తీవ్ర గాయాలు అయ్యాయి. పరిస్థితి విషమించడంతో ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ బుధవారం కృష్ణమ్మ మృతి చెందిందని కుటుంబ సభ్యులు తెలియచేశారు.



## బంగారు తిరుచ్చి పై ఊరేగిన సుందరరాజస్వామి

తిరుచానూరు జూలై 16 (మనం న్యూస్) తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి అనుబంధఆలయంలో కొలువైన శ్రీ సుందరరాజస్వామివారు బుధవారం బంగారు తిరుచ్చి పై భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారి జన్మనక్షత్రం ఉత్తరాభాద్ర సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి నిత్య కైంకర్యాలు నిర్వహించారు. మధ్యాహ్నం శ్రీ కృష్ణస్వామివారి ముఖ మండపంలో శ్రీ సుందరరాజ స్వామి ఉత్సవర్లకు అభిషేకం చేశారు. సాయంత్రం శ్రీ సుందరరాజస్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించి బంగారు తిరుచ్చి పై కొలువుదీర్చారు. అనంతరం విశేషాలంకరణలో విరాజిల్లుతున్న స్వామివారు ఉభయ దేవేరులతో కలసి బంగారు తిరుచ్చి పై కొలువుదీరి ఆస్థాన మండపంలో విహరించి భక్తులకు అభయప్రదానం చేశారు. వర్షం కారణంగా ఊరేగింపు రద్దు చేసిన ఆలయ అధికారులు, పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారికి కర్పూర నీరాజనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ లు రమేష్, ప్రసాద్, ఏవిఎస్వో రాధాకృష్ణమూర్తి, ఇన్స్పెక్టర్లు సుబ్బారాయుడు, చలపతి, సుభాస్కర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

### భాగంగా గంగనపల్లె ప్రజలకు శాశ్వత త్రాగునీటి బోరు ను ప్రారంభించిన మండిపల్లి నిశ్చల్ నాగిరెడ్డి ...

### అప్పకొండయ్యగారిపల్లి గ్రామంలో డోర్ టు డోర్ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి యువ నాయకుడు నిశ్చల్ నాగిరెడ్డి..



లక్కిరెడ్డిపల్లి, జూలై 16 మనం న్యూస్: మండలంలోని అప్పకొండయ్య గారిపల్లి గ్రామం గంగనపల్లి లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజలకు తాగునీటి బోర్ ను ప్రారంభించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కుమారుడు నిశ్చల్ నాగిరెడ్డి తర్వాత గ్రామంలో ఇంటింటికి డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు చేస్తున్న అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు గ్రామ ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు...

## కేసుల్లో పురోగతి సాధించాలి: డి.ఎస్.పి ప్రభాకర్





చౌడేపల్లి జూలై 16 మనం న్యూస్: వివిధ కేసుల్లో వెంటనే పురోగతి సాధించాలని పలమనేరు డిఎస్పి ప్రభాకర్ సూచించారు బుధవారం డివిజన్ స్థాయిలో స్థానిక పోలీస్ స్టేషన్ నందు క్రైమ్ మీటింగ్ జరిగింది ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ వివిధ సమస్యలతో వచ్చేవారిపట్ల మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలన్నారు ఎస్సీ ఎస్టీ కేసులు ఫోక్సో కేసులు పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు సమాజంలో జరుగుతున్న చట్ట వ్యతిరేక విధానాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు పలమనేరు డివిజన్ పరిధిలోని ప్రతి పోలీస్ స్టేషన్లో అర్ధ సంవత్సర నేర పరిశోధన కేసులను సమీక్షించారు ఈ కార్యక్రమంలో పలమనేరు గంగవరం పుంగనూరు చౌడేపల్లి పరిధిలోని సర్కిల్ ఇన్స్పెక్టర్లు ఎస్సైలు పాల్గొన్నారు

## ముద్ద -చర్మవ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి



చౌడేపల్లి జూలై 16 మనం న్యూస్: మండలం పరిధిలోని, పరికిదోన పంచాయతీ చినకాంపల్లి నందు పశువులకు "ముద్ద చర్మవ్యాధి" సోకకుండా నివారకి 'టీకాలు వేశారు చౌడేపల్లి మండలంనకు " 1200" డోసులు టీకాలును పశు సంవర్ధకశాఖ ముద్ద చర్మవ్యాధి టీకాలును పశువులకు వెనూలని లక్ష్యంగా ఉందని పవన్ అన్నారు ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ చర్మంపై చిన్న చిన్న గడ్డలు ఏర్పడతాయన్నారుపశువులకు అధిక జ్వరం ఉండుట కళ్ళ నుండి నీరు కారుతూవుంటుందన్నారు చర్మం క్రింద వుండే శోషరస కణుపులవాపుఆకలి మందగించడం వంటివి సంభవిస్తాయన్నారుపాల ఉత్పత్తి గణనీయంగా తగ్గుతుందన్నారుకావున పాడి పశువులకు వ్యాధి సోకకుండా తప్పనిసరిగా పాడిపై తూలన ముద్ద చర్మవ్యాధి నిరోధక టీకాలును సమీప పశువైద్యకేంద్రాల్లో గ్రామీణ పశువైద్య కేంద్రాలు, రైతు సేవా కేంద్రాలలోని సిబ్బంది ద్వారా ఈ అవకాశాన్ని వినియోగిచుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది ఆనూష మౌనిక రామక్రిష్ణా పాడి రైతులు పాల్గొన్నారు.

## ఈడిగపల్లిలో యువకుడి ఆత్మహత్య



పుంగనూరు జూలై 16 మనం న్యూస్: మండలంలోని ఈడిగా పల్లి గ్రామంలో ఓ యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం చోటుచేసుకుంది పోలీసుల కథనం మేరకు ఈడిగపల్లిలో కాపురం ఉన్న రాధమ్మ కుమారుడు అనిల్ కుమార్ 25 జెసిబి డ్రైవర్గా పనిచేస్తున్నాడు ఇలా ఉండగా చెడు అలవాటులకు బానిసైనా అనిల్ కుమార్ తో భార్యకు విభేదాలు ఏర్పడి పుట్టింటికి వెళ్ళిపోతుంది దీనిపై తల్లి అనిల్ కుమార్ ను మందలించడంతో మంగళవారం తణుకు తన ఇంటిలోనే ఉరివేసుకొని మృతి చెంది ఉండటాన్ని స్థానికులు గమనించారు ఈ మేరకు తల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు సంఘటన స్థలాన్ని చేరుకుని మృతి దేహాన్ని పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు కేసు దర్యాప్తు చేస్తున్నారు



## నాగిరెడ్డిగారిపల్లి గ్రామంలో డోర్ టు డోర్ కార్యక్రమంలో పాలోన్న టిడిపి యువ నాయకులు మౌర్యా రెడ్డి మరియు మండిపల్లి నిశ్చల్ నాగిరెడ్డి ...

### మొట్టుకువాండ్లపల్లిలో రైతులకు సబ్సిడీ డ్రోన్లను పంపిణీ చేసిన టిడిపి యువ నాయకుడు నిశ్చల్ నాగిరెడ్డి..

సంబేపల్లి మండలం, జూలై 16 మనం న్యూస్మండలంలోని నాగిరెడ్డిగారి పల్లి పంచాయతీ మొట్టుకువాండ్లపల్లి హరిజనవాడ లలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని రైతులకు ప్రభుత్వం అందించే సబ్సిడీ డ్రోన్లను పంపిణీ చేసిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి కుమారుడు నిశ్చల్ నాగిరెడ్డి వారి మేనల్లుడు మౌర్య రెడ్డి తర్వాత గ్రామలలో ఇంటింటికి డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు చేస్తున్న అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు గ్రామ ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు...

## తిరుపతి పట్టణ ఏపీ బిసి అధ్యక్షులుగా శేషాద్రి

### ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం



తిరుపతి జులై 16 మనం న్యూస్ : తిరుపతి పట్టణ అధ్యక్షులుగా శేషాద్రి మొదలియార్ ను నియమిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కల్లూరి నాగరాజు గౌడ్ నియామక పత్రాన్ని పంపారని బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల పాటి బుజ్జిబాబు , శేషాద్రి మొదలియార్ కు బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు కల్లూరి నాగరాజు గౌడ్ బీసీ నగర అధ్యక్షులుగా శేషాద్రి మొదలియార్ను నియమించినట్లు నియామక పత్రాన్ని ఆవుల పాటి బుజ్జిబాబు నుంచి శేషాద్రి మొదలియార్ నియామక పత్రాన్ని అందుకున్నారు. అనంతరం శేషాద్రి మొదలియార్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో బీసీ సంక్షేమ సంఘం తిరుపతి పట్టణ అధ్యక్షులు నియమించడం చాలా సంతోషంగా ఉందని, బీసీ సంక్షేమానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల బుజ్జిబాబు, మునస్వామి,అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు



తిరుమల,జూలై 16,మనం న్యూస్ :కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని బుధవారం ఉదయం స్వామివారి నైవేద్య విరామ సమయం అనంతరం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు అందులో ప్రధానంగా గోవా ఆరోగ్య మంత్రి విశ్వజిత్ రాణే,సినీనటి ప్రణీత వేరు వేరుగా శ్రీవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం ఆలయంలోని రంగనాయక మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం చేయగా టీటీడీ అధికారులు స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## బంగారు కుటుంబం చేయాలన్నదే ప్రభుత్వ ధ్యేయం

### కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి వెల్లడి

కావలి, జులై 16:ప్రతి కుటుంబాన్ని బంగారు కుటుంబం చేయాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆ లక్ష్యం దిశగా అడుగులు వేయిస్తున్నారని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. బుధవారం కావలి ఆర్డీవో కార్యాలయంలో స్వర్ణాంధ్ర 2047 కార్యక్రమం పై ఆర్డీవో, ఇతర అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలో దారిద్ర రేఖకు దిగువన దాదాపు 9000 కుటుంబాలు ఉన్నాయని గుర్తించడం జరిగిందని తెలిపారు. ఆ కుటుంబాలను ఆదుకునేందుకే పీ ఫోర్ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కావలిని ఏ విధంగా అభివృద్ధి చేయాలి, 2047వ సంవత్సరానికి కావలి ఏ విధంగా ఉండాలనే విధానాలపై డాక్యుమెంట్ తయారు చేసుకోవడం, ఆ విధంగా ప్రణాళికలు రూపొందించు కోవడం కోసం ఈ సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. నారా చంద్రబాబు నాయుడు పి4 పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని, ప్రభుత్వం, ప్రైవేట్, ప్రజల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. దేశంలో మొట్టమొదటి పి ఫోర్ కార్యక్రమాన్ని మన రాష్ట్రంలో ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. కావలి నియోజకవర్గంలో దాదాపు 9000 కుటుంబాలు దారిద్ర దిగువరేఖన ఉన్నందువల్ల, మరీ చాలా పేదరికాన్ని అనుభవిస్తున్నందువల్ల వాళ్ళందరినీ కూడా ధనవంతులు చేయాలనేది ప్రభుత్వ ఉద్దేశ్యం అని తెలిపారు. ఆయా గ్రామాల్లో ఉన్నత శిఖరాలు అధిరోహించిన వారు ఈ కుటుంబాలను దత్తత తీసుకోవడం జరుగుతుందని, వారికి అవసరమైన అన్ని సహకారాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి పేద కుటుంబాన్ని బంగారు కుటుంబం గా మారుస్తామని తెలిపారు. ఎవరికైతే ఆర్థిక స్తోమత ఉందో వారు ఒక కుటుంబాన్ని దత్తత తీసుకుని, ఆ కుటుంబానికి అండగా ఉండగలిగితే నిజంగా మన జీవితానికి ధన్యత ఉంటుందన్నారు. దేవుడి గుడికి దానం చేయడం కంటే మానవుడి జీవితాన్ని బాగుపరచగలిగితే అదే దేవుడు హర్షించే నిజమైన విషయమని, కాబట్టి ప్రజలందరూ కూడా మానవ సేవకు అంకితం కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సన్నీ వంశీ కృష్ణ, ఎంపిడిఓ శ్రీదేవి, నియోజకవర్గంలోని తహసీల్దార్లు, వ్యవసాయ శాఖ అధికారులు, హౌసింగ్ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు, ఎంపీడివోలు, ఉద్యానవన శాఖ అధికారులు, పశు సంవర్ధక శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శిలు, మున్సిపల్ అధికారులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో నెలకొన్న సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు

### ఎంపీడీవో కృష్ణవేణి స్పష్టం



బి.కొత్తకోట జులై 16 మనం న్యూస్: మండలంలోని పలు గ్రామపంచాయతీలలో నెలకొన్న సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టినట్లు ఎంపీడీవో కృష్ణవేణి తెలిపారు.తాగునీటి సమస్య పరిష్కరించాలని మండలంలోని వేములేటికోట పంచాయతీ,బండమీదపల్లెకు చెందిన మహిళలు ఇటీవల నిరసన తెలియజేసి వినతిపత్రం అందజేశారు.ఈ సమస్యపై సత్వరమే స్పందించిన ఎంపీడీవో కృష్ణవేణి బుధవారం వేములేటి కోట సర్పంచ్ రవి,ఆర్డబ్ల్యూ ఏఈ హేమ కుమార్,పంచాయతీ సెక్రటరీ సునీతతో కలిసి బండమీదపల్లెని సందర్శించారు.అక్కడ ప్రజలతో కాసేపు మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.అదేవిధంగా పల్లెలో బోరువేయడానికి అనువైన స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో కృష్ణవేణి మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారమే తమ ప్రధాన కర్తవ్యమన్నారు.ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే కిందిస్థాయి అధికారుల ద్వారా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషిచేస్తున్నట్లు ఆమె వెల్లడించారు.

## సిఐటియు నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవం



బి.కొత్తకోట జూలై 16 మనం న్యూస్ : నగర పంచాయతీ నందు బోనాసి వెంకటరమణ అధ్యక్షతన బుధవారం నగర పంచాయతీ కమిటీ ఎన్నిక జరిగింది.ఇందులో అధ్యక్షుడిగా ఆవుల శ్రీనివాసులు,ప్రధాన కార్యదర్శి గా వర్ల శివకుమార్, కోశాధికారిగా గుడిపల్లి వెంకటేష్ మరియు కమిటీ సభ్యులుగా డి.శ్రీరాములు, బి.గోపాల్, ఎం. శ్రీనివాసులు,జి.నాగార్జున, సి.రామకృష్ణ,జి. మారతమ్మ,బి.రామలక్ష్మి, ఎన్.సాలెమ్మ,టి.లగుమక్క,ఎన్.శ్రీహరి నగర పంచాయతీ కార్మికులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నగర పంచాయతీ కమిటీ సమావేశానికి ప్రత్యేక ఆహ్వానితులుగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే.వెంకటరామయ్య,సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్.సురేంద్రబాబు హాజరయ్యారు.ఈ సందర్భంగా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ బి.కొత్తకోట నగర పంచాయతీ నగర పంచాయతీ కార్మికుల సమస్యలపై ఎప్పుడు సమస్యలు పరిష్కరించే దిశగా ముందుంటామని కార్మికులకు ఎల్లవేళలా అండగా,తోడుగా ఉంటామని తెలియజేశారు.ఈ కమిటీ సమావేశంలో నగర పంచాయతీ కార్మికులు జి.వెంకటరమణ,అంజమ్మ,ఎ స్.వెంకటరమణ,బి.రామచంద్ర తదిత్తరులు పాల్గొన్నారు.

## కురిజల గ్రామంలో స్వచ్ఛ సర్వేక్షన్

### కార్యక్రమాన్ని సందర్శించి న కేంద్ర బృంద సభ్యులు




రామసముద్రం, జులై 16 మనం న్యూస్: మండలం లోని కురిజల గ్రామంలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ 2025 కార్యక్రమాన్ని బుధవారం కేంద్ర బృంద సభ్యుడు హేమంత్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో పారిశుధ్యం, మురుగినీటి నిర్వహణ, తడి చెత్త – పొడి చెత్త సక్రమ నిర్వహణ, ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ సందర్శించి కంపోస్ట్ తయారీ గురించి మరుగుదొడ్ల వినియోగం గురించి గ్రామాల్లోని కుటుంబాలతో విచారణ జరిపారు. హేమంత్ మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలల్లోని మరుగుదొడ్లు,సామూహిక మరుగుదొడ్లు వినియోగం పారిశుద్ధ్య నిర్వహణ పారిశుద్ధ్య పరిస్థితులు గురించి సర్వే నిర్వహించి ఆయా గ్రామ పంచాయతీ లకు ర్యాంకులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బి. మంగమ్మ, ఎంపీడీవో గఫూర్ , మదనపల్లి కాన్సెన్సీ రిసోర్స్ పర్సన్ నాగరాజు, పంచాయతీ కార్యదర్శి రెడ్డి నరసింహులు, ఇంజనీరింగ్ సహాయకులు శ్రావణి వెల్ఫేర్ సహాయకులు సుబ్రహ్మణ్యం, ఆశా వర్కర్ రత్నమ్మ, సంఘమిత్ర భూలక్ష్మి, ఏఎన్ఎం రుక్మిణి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో దుర్గలమ్మకు దీపాలు



రామసముద్రం,జులై 16 మనం న్యూస్: మండల కేంద్రంలోని బిసి కాలనీ లో వెలిసిన దుర్గలమ్మ అమ్మ వారికి మంగళవారం,బుధవారం మహిళలు దీక్ష లతో దీపాలు, బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. తెల్లవారి జామునుంచే తరలి వస్తున్న భక్తులతో ఆలయ పరిసరాల్లో పండుగ వాతావరణం నెలకొంది .చుట్టు పక్కల గ్రామాల నుండి ఇంటి ఇంటికి దీపం అమ్మ వారికి సమర్పించారు. .ఆలయ పూజారి అమ్మ వారికి అర్చనలు నిర్వహించి భక్తులకు దర్శనబాగ్యం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

## బంగారు తిరుచ్చి పై ఊరేగిన శ్రీ సూర్యనారాయణ స్వామి



తిరుచానూరు, జూలై 16 (మనం న్యూస్) తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి అనుబంధఆలయంలో కొలువైన శ్రీ సూర్యనారాయణ స్వామి వారు బుధవారం బంగారు తిరుచ్చి పై తిరుమాడా వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారి దక్షిణాయన పుణ్యకాలం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి నిత్య కైంకర్యాలు నిర్వహించారు. సాయంత్రం శ్రీ సూర్యనారాయణ స్వామి వారిని సర్వాంగ సుందరంగా అలంకరించి తిరుచ్చి పై కొలువుదీర్చారు. అనంతరం విశేషాలంకరణలో విరాజిల్లుతున్న స్వామివారు తిరుచ్చి పై కొలువుదీరి నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు అభయప్రదానం చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారికి కర్పూర నీరాజనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ దేవరాజులు, ఏవీఎస్వో రాధాకృష్ణమూర్తి, సూపరింటెండెంట్ లు రమేష్, ప్రసాద్, ఇన్స్పెక్టర్లు సుభాస్కర్ నాయుడు, చలపతి, సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమం తనిఖీ చేసిన కేంద్ర బృందం




కలికిరి జూలై 16 మనం న్యూస్ :కలికిరి మండలం గుట్టపాళెం గ్రామంలో బుధవారం స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ 20-25 కార్యక్రమాన్ని కేంద్ర బృందం సభ్యుడు గోవింద స్వామి ఆకస్మిక తనిఖీ చేశారు. గ్రామాలలో పారిశుధ్యం, మురుగునీటి కాలువల నిర్వహణ, తడి చెత్త పొడి చెత్త సేకరణ ను పరిశీలించారు. వర్మీ కంపోస్ట్ షెడ్లను పరిశీలించారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ పై ప్రజలను అడిగి తెలుసుకున్నారు అంగన్వాడి సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలల్లోని మరుగుదొడ్ల నిర్వహణ ను తనిఖీ చేశారు. పారిశుద్ధ్య నిర్వహణ పరిస్థితులు గురించి సర్వే నిర్వహించి, పారిశుద్ధ్య నిర్వహణ లో మెరుగైన గ్రామపంచాయతీలకు ర్యాంకులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ డిప్యూటీ ఎంపీడీవో మహమ్మద్ రియాజుదీన్ , కలికిరి రిసోర్స్ పర్సన్ శంకర్, పంచాయతీ కార్యదర్శి తిమ్మారెడ్డి, ఇంజనీరింగ్ సహాయకులు చక్రపాణి, వెల్ఫేర్ సహాయకులు అరుంధతి, హేడ్ మాస్టర్ ఎల్లారెడ్డి, టీచర్స్ సురేంద్ర రెడ్డి,చంద్రశేఖర్, అంగన్వాడీ టీచర్ నూర్జహాన్, ఆశా వర్కర్, శ్యామలమ్మ సంఘమిత్ర సభ్యులు ఏఎన్ఎం లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కొలింపల్లి లో సీతారాముల కళ్యాణం ఉత్సవం.



చౌడేపల్లి జూలై 16 మనం న్యూస్: మండలంలోని దిగువపల్లి పంచాయతీ కొలింపల్లిలో సీతారాముల కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు నారాయణప్ప ఆధ్వర్యంలో అభయాంజనేయ స్వామి ఆలయ తృతీయ వార్షికోత్సవం సందర్భంగా సీతారాముల కు వేద పండితులు సత్యనారాయణ శర్మ సాంప్రదాయపద్ధంగా వివాహం నిర్వహించారు అనంతరం గానకచేరి ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## హంద్రీనీవా కాలువ దురాక్రమణ పై అధికారులు చర్య తీసుకోవాలి : బీజేపీ నాయకులు డిమాండ్



పుంగనూరు జూలై 16 మనం న్యూస్: పుంగనూరు - పలమనేరు రోడ్డు లోని కుమ్మరనత్తం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఐటిఐ కాలేజ్ వద్ద గల హంద్రీనీవా కాలువ దురాక్రమనకు గురవుతున్నదని భారతీయ జనతా పార్టీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. కుమ్మరనత్తం సర్పంచ్ మరియు గ్రామస్తుల విన్నపం మేరకు దురాక్రమనకు గురైన ప్రదేశాన్ని సందర్శించడం జరిగిందని బిజెపి నాయకులు అయుబ్ ఖాన్, నరసింహులు తెలిపారు. సర్వేనెంబర్ 316 పైకి 5 ఎకరాలు భూమిలో దాదాపు 1.70 సెంట్లు భూమి దురాక్రమనకు గురైనట్లు వారు తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి హంద్రీనీవా కాలువ దురాక్రమణ పై సర్వే చేసి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. పుంగనూరు పట్టణ మరియు మండల పరిధిలో రియల్ ఎస్టేట్ పేరుతో రియల్టర్లు భూఆక్రములకు పాల్పడి, డబ్బులు దండుకుంటున్నారని వారు తెలిపారు. పట్టణంలో జరిగే భూ ఆక్రమణ గురించి ఇప్పటికే పలుమార్లు సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని, అయినప్పటికీ ప్రభుత్వ భూములును కబ్జా చేసుకుని విక్రయాలు చేస్తున్నారని వారు మండిపడ్డారు. కొంతమంది అధికారులు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు తొత్తులుగా వ్యవహరించి సహకరిస్తున్నారని వారు వాపోయారు.

## వాహనాలు తనిఖీ చేసిన ఎస్ఐ నాగేశ్వరరావు.




చౌడేపల్లి జూలై 16మనం న్యూస్: రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఎస్ఐ నాగేశ్వరరావు అన్నారు బుధవారం చౌడేపల్లి పుంగనూరు ప్రధాన రహదారిలో బోయకొండ ఆర్చి వద్ద వాహనాల తనిఖీని నిర్వహించారు ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలి అన్నారు ఆటోలలో ఓవర్ లోడ్ వేరాదన్నారు మద్యం సేవించి వాహనాలను నడపరాదన్నారు ఎవరైనా అతిక్రమిస్తే కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వృద్ధురాలి మెడలోంచి బంగారం గొలుసు అపహరణ



పుంగనూరు జూలై 16 మనం న్యూస్ : వృద్ధురాలి మెడలోంచి బంగారం గొలుసును దొంగలించుకుని వెళ్ళిన సంఘటన పుంగనూరులో బుధవారం చోటుచేసుకుంది బాధితురాలు కథనం మేరకు పుంగనూరు పట్టణంలోని కట్ట కింద పాలెం కు చెందిన ఎస్ భాగ్యలక్ష్మి 65 ఇంటిముందు ఉండగా పల్సర్ బైక్ పై వచ్చిన ఇద్దరు దుండగులు మెడలో ఉన్న 24 గ్రాముల బంగారం చైన్ లాక్ కు వెళ్లారు ఘటనలో వృద్ధురాలు కిందికి పడిపోయి ఉండటం వల్ల స్వల్ప గాయాలు అయ్యాయి పట్టపగలే ఈ ఘటన చోటు చేసుకోవడంతో స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు

## కలికిరి ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్ మరియు వ్యవసాయ శాఖ అధికారుల ఆకస్మిక తనిఖీలు.



కలికిరి జూలై 16 మనం న్యూస్ :కలికిరి పట్టణం లోని ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్ డిపార్టుమెంట్ మరియు వ్యవసాయ శాఖ అధికారులు బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అలీ ట్రేడర్స్ లో 12 మెట్రిక్ టన్నుల ఎరువులు వాటి విలువ 2.35 లక్షలు, సిరి ఆగ్రో మార్ట్ లో 0.95 మెట్రిక్ టన్నుల ఎరువులు వాటి విలువ 0.725 లక్షలు అక్రమంగా నిల్వ ఉంచిన ఎరువుల ను సీజ్ చేశారు. క్రాంతి ట్రాన్స్ పోర్ట్ లో అక్రమంగా నిల్వ ఉంచిన 93వేల 31 రూ" విలువ గల ఎరువులు, పురుగు మందులను సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం వో.ఏ.డీ.ఏ ఎల్లప్ప, తిరుపతి విజిలెన్స్ డిపార్టుమెంట్ సీఐ చంద్రశేఖర్, వ్యవసాయ అధికారులు హేమలత, పవన్ కుమార్, వీఆర్వో ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

### అమరావతిలో అమరజీవి

## పొట్టి శ్రీరాములు మోమోరియల్ ట్రస్టుకు స్థలం కేటాయింపు

**హర్షం వ్యక్తం చేసిన జగ్గంపేట ఆర్యవైశ్యులు.**




జగ్గంపేట జులై 16: : జగ్గంపేట స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. ముందుగా అమరజీవి పొట్టి శ్రీరాములు, మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతి వనంకు ఆరు ఎకరాల 80 సెంట్లు స్థలం కేటాయింపు పై హర్షం వ్యక్తం చేస్తూ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు(కొండబాబు ) మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కు దశ దిశ రూపొందిస్తున్న వెజినరీ నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అమరజీవి పొట్టి శ్రీరాములు రాష్ట్రానికి చేసిన సేవలను గుర్తిస్తూ ఆయన ఆత్మ బలిదానాన్ని గుర్తు చేసుకుంటూ రాష్ట్ర రాజధాని అమరావతిలో అమరజీ పొట్టి శ్రీరాములు ట్రస్ట్ కు 6 ఎకరాల 80 సెంట్లు స్థలం కేటాయించి 58 అడుగుల పొట్టి శ్రీరాములు గారి విగ్రహాన్ని నెలకొల్పి స్మృతి వనం ఏర్పాటు చేయడం మా ఆర్యవైశ్యులందరికీ ఎంతో ఆనందంగా ఉందని స్మృతి మనం పెట్టే ప్రాంతం ఒక పర్యాటక ప్రాంతంగా బాసిల్లడానికి కూటమి ప్రభుత్వం చేస్తున్న ఇంతటి మహత్కార్యాన్ని స్వాగతిస్తూ అభ్య ర్దన వ్యక్తం చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, మంత్రి లోకేష్ కి, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ దుండి రాకేష్ కి, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకి, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో బి నూకబాబు, కంచర్ల శ్రీనివాస్, కంచర్ల బాబు, కొత్త నాగ పండు, వి రాధాకృష్ణ రావు, కొత్త రాము, కొత్త వీర్రాజు, కొత్త నాగేశ్వరరావు, వి వెంకటేశ్వరరావు, మాతంశెట్టి సాయిబాబా, మాతంశెట్టి నారాయణ, మానేపల్లి నానాజీ, కొత్త శ్రీను, అధిక సంఖ్యలో ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు

**నగర మేయర్ సురేష్ బాబు, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాష, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి**



కడప జూలై 16 :కడప అభివృద్ధి ఒక్క వైస్సార్సీపి ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఉన్నప్పుడు మాత్రమే జరిగిందని వైస్సార్సీపి నేతలు మాజీ ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా,మేయర్ సురేష్ బాబు, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, లు పేర్కొన్నారు. కడప నగరంలో ని 33వ డివిజన్ ఇన్చార్జి స్టేట్ మైనార్టీ అధికార ప్రతినిధి గౌస్ బాషా (చాక్లెట్) లో చేతుల మీదుగా టెంకాయలు
s ల్లా ట ి ట
శంకుస్థాపనఅభివృద్ధికార్యక్రమాలకుశ్రీకారంచుట్టారు. 15వ ఫైనాన్స్ స్కీమ్ నిధులతో నగరంలోని పలు డివిజన్ లలో చేపట్టే అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. నగర మేయర్ కే సురేష్ బాబు, మాజీ ఉప ముఖ్యమంత్రి ఎస్.బి అంజద్ భాష,ఎమ్మెల్సీఎమ్ వి రామచంద్రారెడ్డి 33 డివిజన్లో చేపట్టే అభివృద్ధి పనులకు పూజాకార్యక్రమాలునిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగర ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలనే లక్ష్యంతో అభివృ ద్ధి పనులు చేపడుతున్నామన్నారు. సకాలంలో నాణ్యతతో పనులు పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్ర మంలో 34 డివిజన్ ఇన్చార్జి అక్బర్ ఆలీ, 36 డివిజన్ ఇంచార్జి రఫీ, 38వ డివిజన్ కార్పొరేటర్ మార్బుల్ భాష, 37వ డివిజన్ ఇంచార్జ్ బసవరాజు, 31 డివిజన్ కార్పొరేటర్ అజిమతుల్లా, 35 డివిజన్ కార్పొరేటర్ షంషీర్, వైసిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు వెంకటసుబ్బమ్మ, వైసిపి మహిళా నాయకురాలు డివిజన్ ఇంచార్జ్ నివేదిత, సుజిత, సరస్వతమ్మ, ఉమామహేశ్వరి, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ఆఫీస్ వద్ద రిలే దీక్ష 3వ రోజు



**కలెక్టర్ గారు మాకు న్యాయం చేసి**
**మా మోర ఆలకించు**
**మాపై దాడి చేసిన ఏడు మంది పై**
**కేసు నమోదు చేయాలి**

**ఆంధ్రప్రదేశ్ దళిత గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగిపోగు నారాయణ, మహబూబ్ బాషా**

కడప జూలై 16:కలెక్టర్ కార్యాలయం ఎదుట 3వ రోజు రిలే నిరాహార దీక్ష చేయడం గురించి సర్వే నెంబర్ 25లో 11.44 సెంట్లు,పైకి,1.40 సెంట్లు, 41సర్వే నెం. లో 4.20 పైకి 3.69 సెంట్లు సర్వే నెంబర్ 44 లో 4.00 ఎకరాల భూమి సర్వే కొలతలు వేసి మండల అధికారులు అప్పగించలేదని ఆంధ్రప్రదేశ్ దళిత గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగిపోగు నారాయణ, మహబూబ్ బాషా లు రిలే నిరాహార దీక్ష 2వ రోజు చేయడం జరిగిందన్నారు. బుధవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాశి నాయన మండలం, మూలపల్లి గ్రామం కు చెందిన టి. మహబూబ్ బాషా తండ్రి చిన్న పక్కృతి చెందిన భూమిని సర్వేర్ తో కొలతలు వేసి అప్పగించుట పైన తెలిపిన సర్వే నెంబర్ల లో ఉన్న భూమిని షరీఫ్, మొహిదీన్ షాబ్ వారి బంధువులు మా భూమి సర్వే చేసి రాళ్లు నాటిన భూమిలో మరల వారు పీకేసి దౌర్జన్యంగా దొంగ పత్రాలు సృష్టించి సర్వే చేయకుండా నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారిపై కేసు నమోదు చేయమని పోలీస్ స్టేషన్కు వెళితే అక్కడ మమ్మల్ని నాన్న దుర్భాషలాడి పోలీసులు వేధిస్తున్నారని ఈ విషయంపై మాకు న్యాయం చేసి మా భూమి మాకు దక్కేదట్లు చూడాలని అధికారం కోరారు.ఎస్సై, డిప్యూటీ ఎమ్మార్వో, సచివాలయం సర్వే ల వారిపై చర్యలు తీసుకొని ఎడల రాష్ట్రమంతా ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, నాయకులు డబ్ల్యూ రాము తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ పాలకొండ రామస్వామి దేవస్థానం

## శ్రావణమాసం పోస్టర్ ఆవిష్కరించిన కడప ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డప్ప గారి మాధవి రెడ్డి

**తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాసులరెడ్డి**



కడప జూలై 16: శ్రీ పాలకొండ రామస్వామి దేవస్థానం శ్రావణమాసం వారోత్సవాలు సందర్భంగా 25-07-2025 నుండి 23-08-2025 జరుగు శ్రీ పాలకొండ రామస్వామి వారి దేవస్థానం శ్రావణమాసం పోస్టర్ ను రాష్ట్ర ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డప్ప గారి మాధవి రెడ్డి తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు, కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రెడ్డప్ప గారి శ్రీనివాసుల రెడ్డి బుధవారం కడప నగరంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో శ్రీ పాలకొండ రామస్వామి శ్రావణమాస పోస్టర్ ను వారి చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో శ్రీ పాలకొండ రామస్వామి దేవస్థానం ఆలయ చైర్మన్ బురి రెడ్డయ్య యాదవ్ ఆలయ ఈవో కె. శ్రీనివాసులు తెలుగుదేశం నాయకులు మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ అర్చకులు కేసీ. యోగేష్, ఆలయ కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, సి. ఎల్లయ్య సుజాత, రమణమ్మ, లక్ష్మీదేవి, ఆలయ సిబ్బంది ఓ సూర్యనారాయణ , మిరియాల ఈశ్వరయ్య, అటెండర్ నారాయణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత

**నగర మేయర్ బి.వై. రామయ్య**

**22 తీర్మానాలకు స్థాయి సంఘం ఆమోదం**

**రూ.7.31 కోట్ల అభివృద్ధి పనులకు పచ్చజెండా**



కర్నూలు జులై 16 : నగరంలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేసినట్లు నగర మేయర్ బి.వై. రామయ్య అన్నారు. బుధవారం నగరపాలక కార్యాలయంలో స్థాయి సంఘ సమావేశం నిర్వహించారు. మొత్తం 22 తీర్మానాలు, రూ.7.31 కోట్ల అభివృద్ధి పనులకు పచ్చజెండా ఊపారు. కార్యక్రమంలో కమిషనర్ పి.విశ్వనాథ, అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఇశ్రాయేలు, ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, అకౌంట్స్ ఆఫీసర్ చుండి ప్రసాద్, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఆమోదించిన తీర్మానాల్లో కొన్ని: 1. 200 మంది ప్రత్యేక పారిశుద్ధ్య కార్మికులు కాలపరిమితి మరో 5 నెలలకు పొడిగించి, అందుకు అవసరమైన రూ.1.72 కోట్లు కేటాయించారు. 2. 7వ వార్డు జెండావీధి, సున్నం వీధి ప్రాంతాల్లో సిసి డ్రైన్, రహదారుల నిర్మాణానికి రూ.30 లక్షలు మంజూరు చేశారు. 3. శ్రీ బసవ కూడలి (శ్రీరామ టాకీస్ సర్కిల్) సెంట్రల్ మీడియన్ల అభివృద్ధికి రూ.50 లక్షలు కేటాయించారు. 4. మోక్షగుండం విశ్వేశ్వరయ్య (గాయత్రీ ఎస్టేట్) కూడలి విస్తీర్ణం తగ్గించి, అభివృద్ధి చేయుటకు రూ.25 లక్షలు కేటాయింపు. 5. 46వ వార్డు అశోక్ నగర్ పాలకొట్టాల ప్రాంతంలో డ్రైనేజీ కాలువ నిర్మాణానికి రూ.49.60 లక్షలు కేటాయింపు. 6. 49వ ఎన్.ఆర్. పేట నాయుడు అపార్ట్మెంట్ వద్ద రూ.22 లక్షలతో సిసి రహదారి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. 7. తుంగభద్ర నది వద్ద ఓల్డ్ పంప్ హౌస్ నందు రూ.22.50 లక్షలతో వాహనాల గ్యారేజ్ నిర్మాణానికి పచ్చజెండా ఊపారు. 8. 19వ వార్డు రాంప్రియా నగర్ నందు రూ.45 లక్షలతో బిటి రోడ్డు నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. 9. 20వ వార్డు బిటిఆర్ నగర్ నందు సిసి డ్రైన్, రహదారుల నిర్మాణానికి రూ.49.00 లక్షలు మంజూరు. 10. 31వ వార్డు శరీన్ నగర్ నందు రూ.35.00 లక్షలతో సిసి రహదారి నిర్మాణానికి పచ్చజెండా ఊపారు. 11. పెద్దపాడు నందు రూ.49.90 లక్షలతో సిసి రహదారి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. 12. 29వ వార్డు సాంబశివ నగర్, పార్థసారథి నగర్ ప్రాంతాల్లో రూ.30 లక్షలతో పైప్లైన్ నిర్మాణానికి ఆమోదం తెలిపారు. 13. 22 రకాల విద్య, వైద్య సంస్థలకు సంబంధించి 12 సంవత్సరాల క్రితం పెంచిన శానిటేషన్, నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ల జారీ రుసుమను పెంచుతూ ఆమోదం తెలిపారు. 14. సియన్జి వ్యర్థాలను ఆగస్టు 1 నుండి ఎక్కడబడితే అక్కడ పాడేయకుండా, నగరపాలక తెలిపిన ప్రైవేటు సంస్థల ద్వారా ట్రాక్టర్కు రూ.1,000, టిప్పర్కు రూ.2,000 చెల్లించి జొహరపురం సి %ꫮ% డి రీసైక్లింగ్ ప్లాంట్కు తరలించుట, నిబంధనలను ఉల్లంఘించిన వ్యక్తులపై రూ.1,000 నుండి రూ.25,000 జరిమానా విధించుటకు కమిషనర్కి అధికారాలు బదలాయింపు. 15. 40వ వార్డు సంతోష్ నగర్ నందు రూ.45 లక్షలతో సిసి రహదారులు, డ్రైనేజీ నిర్మాణానికి ఆమోదం తెలిపారు. 16. 18వ వార్డు జొహరపురం అబ్దుల్ సత్తార్ నగర్ నందు రూ.18 లక్షలతో పైప్లైన్, రూ.50 లక్షలతో డబ్లూబియం రహదారి నిర్మాణానికి ఆమోదం. 17. 17వ వార్డు జొహరపురం తెలుగు గేరి నందు శిథిలావస్థకు చేరిన పబ్లిక్ టాయిలెట్ల పునః నిర్మాణానికి రూ.38.50 లక్షలు కేటాయింపు.